## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మునిపల్లి విద్యార్థులు

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మండల కేంద్రమైన మునిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్‌ఐ) జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 బాలబాలికల టౌర్నమెంట్ కం సెలక్షన్‌లు సంయుక్త ఇంటర్నేషన్ స్కూల్‌లో నిర్వహించారు. జిల్లాలోని నలు మూలల నుంచి (జహీరాబాద్, పటాన్‌చెరు, నారాయణఖేడ్) జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ స్కూల్స్ (మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ సొసైటీ), మోడలల్ పాఠశాలలు, కేజీబీవి, ప్రైవేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్‌ల నుంచి ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొనగా మునిపల్లి పాఠశాలకు చెందిన అండర్ 17 బాలికల విభాగంలో స్రవంతి, అమూల్య, వర్షిత, వైష్ణవి, వర్షిని, వందనశ్రీ, అశ్వినీ, అండర్ 14 బాలికల విభాగంలో స్పందన, హర్షవర్ధిని, వైష్ణవి, లిఖిత, అండర్ 17 బాలుర విభాగంలో డి అఖిల్, జి అభిషేక్, అండర్ 14 బాలుర విభాగంలో ప్రదీప్, అభినయ్‌లు ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల బాధ్యులు ప్రత్యేకంగా అభినందించారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## రెచ్చిపోతున్న చైన్ స్నాచర్లు

**పాపన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** దుండగులు రెండు రోజుల వ్యవధిలోనే బంగారం చోరీ ఘటనలు యాదేశ్చగా కొనాగిస్తుండటంతో పోలీసులకు చోరీ సంఘటనలు సవాలుగా మారాయి. గత సోమవారం కుర్తివాడకు చెందిన పుట్టి శ్వేత మెడలో నుంచి కండ్లలో కారం పొడి చల్లి 2 తులాల బంగారు గొలుసును దుండగులు తస్కరించిన విషయం పాఠకులకు విధితమే. బుధవారం కుర్తివాడకి చెందిన పట్లోళ్ల నాగరాజు ఇంట్లో ఇద్దరు దొంగలు చొరబడి 4 నుంచి 5 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకుపోయారు. ఇంటి యజమాని నాగరాజు పనుల నిమిత్తం బయ టకు వెళ్లగా నాగ రాజు భార్య బందుల వద్ద విందులో పాల్గొనేందుకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేరని గ్రహించిన దుండగులు ఇంట్లోకి చొరబడి ఇంటి లోపలు గడియ పెట్టుకుని దొంగతనానికి పాల్పడుతు న్నారు. నాగరాజు భార్య విందును ముగించుకుని ఇంటికి వచ్చి తలుపులు తట్టగా ఎంతకూ తెరుచు కోకపోవడంతో చేసిన అల్లర్లలకు లోపల ఉన్న దుండగులు తలుపులు తెరుచుకుని బయటకు వచ్చి ముందుగానే అందుబాటు లో ఉంచుకున్న ద్విచక్ర వాహనంపై ఊడాయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

## మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపినమంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రవక్త జీవితం మానవాళిక ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందన్నారు. తోటి వారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్థాలను తీసుకురావాలని అకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ అయన బోధనలను సార్థకం చేయాలన్నారు.

## సంగారెడ్డిలో కొండాబాపూజీ జయంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్**



సంగారెడ్డిలో కొండా బాపూజికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఆదర్శపురుషులు, ఉద్యమ నాయకులు, స్వతంత్ర్య యోధులు కొండా లక్ష్మణ్ బాపూజి అని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురష్కరించుకుని బుధవారం ఎఫ్ఆర్ఎస్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌లు లక్ష్మన్ బాపూజీ సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, నాయకులు బిరయ్యయాదవ్, మాణిక్యం, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ముకుంద్ నాయక్ తండాను పరిశీలించిన అదనపు కలెక్టర్



ముకుంద నాయక్ తండాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**కంగ్టి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండలంలోని ముకుంద నాయక్ తండాను బుధవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. గ్రామంలో నిర్మించిన 140 మీటర్ల సిసి రోడ్డును అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించి స్వయంగా కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గ్రామ సర్పంచ్ రాథోడ్ సురేఖకు పలు సూచనలు చేశారు. గ్రామంలో చేపట్టాలను కుంటున్న అభివృద్ధి పనులకై గ్రామ పంచాయితీ సభను ఏర్పాటు చేసి పనుల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఇఒ సురేష్ మోహన్, డిఎల్‌పిఒ సంజీవ్, మండల అధికారులు పాల్గొన్నారు.

## చంద్లాపూర్‌కు అరుదైన గౌరవం

**ఢిల్లీలో అవార్డు అందుకున్న సర్పంచ్**



ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న చంద్లాపూర్ సర్పంచ్ చంద్రకళరవిగౌడ్

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో బెస్ట్ టూరిజం విలేజ్‌గా చిన్నకోడూరు మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామం ఎంపిక కాగా దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం అవార్డును అందుకున్నారు. సర్పంచ్ సురగోని చంద్రకళరవి, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి అజయ్ భట్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. చంద్లాపూర్‌తో పాటు జనగాం జిల్లాలోని పెంబర్తి గ్రామం ఉత్తమ పర్యాటక గ్రామాలుగా ఎంపికయ్యాయి. చంద్లాపూర్ గ్రామానికి అరుదైన గౌరవం లభించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ చంద్లాపూర్‌కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చంద్లాపూర్ గ్రామంలో రంగనాయకసాగర్‌తో పాటు టూరిజం విలేజ్‌గా జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సిద్దిపేట ప్రజలకు రంగనాయకసాగర్‌లో భూమి త్యాగం చేసిన త్యాగ ధనులకి దక్కిన గౌరవమని సిద్దిపేట ప్రజలకు అయన అభినందనలు తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ చంద్లాపూర్‌కు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక కృషితోనే చంద్లాపూర్‌కు అవార్డు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళరవిగౌడ్‌లను అభినందించారు. కాగా సర్పంచ్ సురగోని చంద్రకళరవి గౌడ్‌లు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం అదృష్టంగా బావిస్తున్నామని తెలిపారు. మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# టేక్మాల్ మండల పరిషత్‌లో ఏం జరుగుతోంది..!

**- లబ్దికోసమే నాయకుల ప్రయత్నమా..ఆ కూర్చి కోసమే అధికార బదిలీలా..!!**

**- ఎంపిడిఓల బదిలీల వెనుక దాగిన మర్మమేమిటో..?**



టేక్మాల్ మండల పరిషత్ కార్యాలయం ఇన్‌సెట్లో (ఎంపిడిఓ కూర్చి)

**టేక్మాల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అసలు ఏం జరుగుతుందని, ఎండిఓల బదిలీలా వెనుక దాగిన మర్మమేమిటి ? రాజకీయా నాయకుల లబ్దికోసమా..? ఆకూర్చి అధికారుల ప్రమేయంతోనా అని మండలంలో చర్చనీయాంశాంగా మారింది. గత 15 రోజుల కిందట ఈ ఎంపిడిఓ మాకోద్దు అంటూ పంచాయితీ కార్యదర్శులు మూకుముడిగా అందోల్ శాసన సభ్యులు క్రాంతి కిరణ్ వద్దకు వెళ్లి వారి గొడును వెల్లబోసుకున్నారు. అది విన్న ఎమ్మెల్యే గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమావేశం అంటూ బయటకు పొక్కకుండా చూశారు, పంచాయితీ కార్యదర్శులు సైతం రాజకీయాలు చేయడం ఏంటని, వారిని కలుపుకొని ప్రజా ప్రతినిథులే ఇదంతా చేశారని ఆ నోట ఈనోట ఎంపిడిఓ మాకోద్దు అన్న మాట బహిర్గతం అయిన విషయం తెల్సిందే. ఈ బదిలీ రాజకీయంగా మారడంతో మండల పరిషత్ అధ్యక్షురాలి సమక్షంలో పార్టీ ప్రముఖ నాయకుల సారద్యంలో సమావేశం ఏర్పాటు చేసి సమిష్టి కృషితో అభివృద్ధి చేసుకోవాలని విలేఖరుల సమావేశంలో చెప్పారు. వారం రోజుల్లో ఎంపిడిఓ బదిలీ కావడం తథ్యమంటూ ప్రముఖ నాయకులు సవాళ్లు విసరాడం బహిరంగానే కనిపించింది. అనుకున్నట్లే టేక్మాల్ ఎంపిడిఓ భారతీ శివ్వంపేటకు బదిలీ ఆయ్యారు. టేక్మాల్ ఎంపిఈఓ రియజోద్దిన్‌కు ఇంచార్జ్ ఎంపి డిఓగా భాద్యతలు అప్పగించారు. దీంతో మండలంలో ఎంపిడిఓ బదిలీలు రాజకీయ చర్చ వేధిక మారింది. అసలు ఎంపిడిఓలు ఎందుకు బదిలీలు ఆవుతున్నారని దాని వెనకాల దాగిన మర్మం ఏమిటని ఆలోచిస్తున్నారు. కొందరు నాయకులు ఎంపిడిఓ బదిలీ కావాలని కొరుతున్నారని, కాదూ కాదూ గత తొమ్మిదేళ్లుగా కార్యాలయలంలో తిష్ట వేసిన ఆ అధికారే ఈ పని చేయిస్తున్నారే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల నేపధ్యంలోనే ఆ అధికారికి సైతం ఎంపిడిఓ భాద్యతలు అప్పగించలేదని తెల్సింది. 2019 సంవత్సరంలో ఉన్న ఎంపిడిఓగా పని చేసిన వెంకట శైలేష్ ఎన్నికల అయిన 2 నెలలకే బదిలీపై వెళ్లి పోయారు. అదే ఏడాది హిరణ్మయి ఎంపిడిఓగా భాద్యతలు చేపట్టి ప్రమోషన్‌పై 2021లో వెళ్లి పోయారు. 2021లో టేక్మాల్ ఎంపిడిఓగా లక్ష్మి జనవరి 16 వరకు 2022 వరకు పనిచేశారు. కౌడిపల్లి ఎంపిడిఓగా విధులు నిర్వర్తిస్తున్న ఎంపిడిఓ భారతీ టేక్మాల్ ఎంపిడిఓ డిప్యూటేషన్‌పై వచ్చారు.

భారతీ ఎంపిడిఓ భాద్యతలు కేవలం 8 నెలలే చేయడం గమనార్హం. టేక్మాల్ రెగ్యులర్ ఎంపిడిఓ సీతారా వమ్మ రేగోడ్ డిప్యూటేషన్ ఎంపిడిఓ విధులు నిర్వర్తిస్తుంది. గత ఐదేళ్లలల్లో టేక్మాల్ మండల పరిషత్‌కు 5 మంది ఎంపిడిఓలు రావడం పోవడంపై ప్రత్యేక చర్చలు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే అవినీతికి ఎంపిడిఓలు సహకరించడంలేదా..? లేక ప్రజా ప్రతినిధులకు సహకరించడం లేదా..? గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియ వస్తుండటంతో ఏవైనా బిల్లులు చేసుకునే ప్రయాత్నమేమో అధికార మార్పుల కోసమో.? అంటూ పలు అనుమానాలను వ్యక్తం అవుతున్నాయి. మండల అధికారులు కార్యాలయంలో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నరన్న ఆరోపణలున్నాయి. ఎవరికి వారే ఎమునా తీరు అన్నట్లు సమయ పాలన పాటించకుండా అధికారుల తీరు ఉందని స్థానికులు అంటున్నారు. గ్రామాల్లో ఉండాల్సిన పంచాయితీ కార్యదర్శులు సమయ పాలన పాటించకుండా మండల కార్యాలయానికి వచ్చి వెళ్తున్నరని వారిపై చర్యలు ఏం తీసుకోరా అంటు ప్రశ్నిస్తున్నారు. టేక్మాల్ మండల పరిషత్ అధికార రాజకీయాలపై ఇటు ప్రజా ప్రతినిధులకు. అటు జిల్లా అధికార యంత్రాగానికి దృష్టి పడిందని చెప్పచ్చు.

# కాంగ్రెస్ కోసమే బ్రతికాం.. కాంగ్రెస్ కోసమే చస్తాం

**-వలస నేతలకు కాంగ్రెస్‌లో చోటు లేదు**

**-పార్టీ బలోపేతమయ్యాక ఇంకొకరి చేతిలో పెడితే ఒప్పుకోం**

**-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశంలో నిర్ణయం**



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** గడచిన పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసమే తాము పని చేశామని, అవసరమైతే పార్టీ కోసం ప్రాణ త్యాగాలకు సిద్ధమని మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు తీర్మాణం చేశారు. ఈ మేరకు మెదక్‌లో సమావేశమైన పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్దన్, ముడావత్ అశోక్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నేతలు బుధవారం విలేకరులతో మాట్లాడారు. మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం బ్రతికామని, దానికోసమే చస్తామని వారు వెల్లడించారు. గత పదిహేనేళ్లుగా కాంగ్రెస్‌ను నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా తయారు చేసిన ఘనత తమదేనని ప్రకటించారు. మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిల విధానాలపై పోరాటం చేసి కాంగ్రెస్‌కు ఎనలేని గౌరవం తెచ్చిపెట్టామని వారు వెల్లడించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి చిన్న కార్యకర్తకు టికెట్ ఇచ్చినా గెలిచే పరిస్థితికి వచ్చిందంటే అది తమ ఘనత మాత్రమేనని పేర్కొన్నారు. ఈ రోజు కాంనరగెస్ పార్టీని వలస నేతల చేతిలో పెడితే ఒప్పుకోమని హెచ్చరించారు. సమయానికి వచ్చి టికెట్ అడగడం అసమంజసమని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నియమావళిని అతిక్రమించి కాంగ్రెస్ అభ్యర్థి తానేనంటూ ఒక నేత పార్టీలో చేరకముందే ప్రకటించడం వారి అవివేకానికి నిదర్శనమని వెల్లడించారు. వలస నేతలు వెనుక సీటులోనే ఉండాలని, ముందు వరుసలో ఉంటూ ఇప్పటి వరకు కాంగ్రెస్‌లో కొనసాగిన కార్యకర్తలను అగౌరవపరిచినట్లేనని వారు విశ్లేషించారు. ఇంతకాలం పాటు అధికార పార్టీలో కొనసాగిన నేతలు కాంగ్రెస్ గాలి వీయగానే ఇందులోకి వచ్చి, ఇక్కడ టికెట్ కూడా తమదేనని ప్రకటించుకోవడం వారి ఆధిపత్య పోకడలకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నేతలపై దండయాత్ర చేసేలా నేనొచ్చేస్తున్నా.. మెదక్ కాంగ్రెస్ టికెట్ నాదే అని చెప్పుకోవడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంతులు భూమన్న, నాగిరెడ్డి, అక్బర్ భాయ్, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు భరత్‌గౌడ్, చిన్నశంకరంపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మదూరు నవీన్, చిన్నశంకరంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కడియాల మల్లేష్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్‌చౌదరి, రామాయంపేట మండల ఎస్టీ సెల్ అద్యక్షులు చందర్ నాయక్, మెదక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్, చిన్నశంకరంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రవిచంద్, నర్సింలు నాయక్, డాకి నాగేందర్, సంపత్, చింటూ, సురేష్, నరేష్, శ్రవణ్, యశ్వంత్, సాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నీమ్జ్‌కు వెళ్లే రోడ్డు పనులను అడ్డుకుంటున్న రైతులతో మాట్లాడుతున్న భూసేకరణ ఆర్డీఓ రాధాబాయి

## రోడ్డు పనులను అడ్డుకున్న రైతన్నలు

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండలంలోని హుగ్గెల్లి చౌరస్తా నుంచి నీమ్జ్ ప్రాంతానికి నూతనంఆ నిర్మిస్తున్న రోడ్డు పనులను భూనిస్వాసితులు బుధవారం అడ్డుకున్నారు. రైతులు రోడ్డు పనులను అడ్డుకున్నట్లు తెలుసుకున్న నీమ్జ్ భూసేకరణ అధికారి ఆర్డీఓ రాధాబాయి జహీరాబాద్ రూరల్ ఎస్ఐ సిహెచ్ ప్రసాద్‌రావుతో కలిసి సంఘటన స్థలానికి భూ యజమానులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతులు చంద్ర కాంత్, అరుణ్‌కుమార్‌లు మాట్లాడుతూ తమ పట్టా భూములు రోడ్డు కొరకు 19 గుంటల తీసుకుంటున్నట్లు నోటీసులు ఇచ్చారని, కాని భూమికి సంబంధించి నష్ట పరిహారం మాత్రం చెల్లించకుండా రోడ్డు పనులు చేపడితే ఎలా అని అధికారి రాధాబాయిని ప్రశ్నించారు. తమ భూమిని ఎన్‌ఏ చేశామని, ఎన్‌ఏ ప్రకారం నష్టపరిహారం అందించాలని డిమాం డ్ చేశారు. నష్టపరిహారం కోసం సంబంధిత అధికారులను సంప్రదించినా ప్రయోజనం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, అక్టోబరు 3వ తేదీన కోర్టు తీర్పు చెప్పను న్నందున అప్పటి వరకు రోడ్డు పనులు కొనసా గించవద్దని రాధాబాయికి రైతులు సూచించారు. ఈ అక్టోబరు 3వ తేదీన మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శంకుస్థాపన కార్యక్రమం ఉన్నందున రోడ్డు పనులను అడ్డుకోవద్దని, కోర్టు తీర్పుకు అనుగుణంగా నష్టపరిహారం అందిస్తామని అధికారి రాధాబాయి రైతులకు నచ్చచెప్పినా ప్రయోజనం లేకపోవడంతో తిరిగివెళ్లిపోయారు.

# ప్రమాదాల నివరణకే ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు

**మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి**



ఉచిత లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌లను అందిస్తున్న దృశ్యం

**దుబ్బాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** మిషన్ భగీరథతో మహిళకు నీటి కష్టాలు తీర్చిన ఘనత సిఎం కేసిఆర్‌దే అని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలో తిరుమల ఫంక్షన్ హాల్‌లో దుబ్బాక మండల మహిళ స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతుడూ తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మహిళకు చాల వరకు పని భారం తగ్గిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మందు మహిళలు నీటి కోసం అనేక ఇబ్బందులు ఎద్కుకునేవారు. నీటి కొరతతో ఇంటికి ఆడపిల్లను ఇచ్చె వారు కాదు అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే మీషన్‌భగీరథ పథకంతో ప్రతి ఇంటీకి త్రాగు నీరు అందించి నీటి కష్టాలు తీర్చింది మ్ముమాటికి సిఎం కేసిఆరే అన్నారు. తెలంగాణ వచ్చాకే కాళ్యాణలక్ష్మి, ఒంటరి మహిళ ఫించన్లు, వితంతువు ఫించన్లు, బ్యాంక్ రుణాలు, ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రం లో లేవన్నారు. మహిళలా ఆర్థికాభివృద్ధికి సిఎం కేసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో రానించేందుకు సిఎం కేసిఆర్ ప్రత్యేక పట్టుదలతో పని చేస్తున్నారన్నారు. అనంతరం దుబ్బాక రూరల్ గ్రామాలకు చెందిన 1470 మంది యువతి, యువకులకు ఎంపి ప్రభాకర్ రెడ్డి స్వంత ఖర్చులతో ఉచితంగా లర్నింగ్, డ్రైవింగ్ లైసెన్స్‌లను అందించారు. రోడ్డు ప్రమాదాల నిరవరణకే ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. యువతి, యువకులు ద్వీ చక్ర వహానాలు నడిపే క్రమంలో లైసెన్స్‌లు లేక చాలా ఇబ్బందులకు గురు కావడంతో పాటుగా రోడ్డు ప్రమాదాలకు గురౌవుతున్నరని గమణించి ప్రమాదాలనివారణకు ఉచింత డ్రైవింగ్ లైసెన్స్‌లను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు తప్పక హెల్మెంట్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జింతల జ్యోతికృష్ణ, జడ్పిటిసి కడతల రవిందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భూంపల్లి మనోహర్ రావు, మహిళ సంఘం అధ్యక్షురాలు స్వాతి, జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎల్లా రెడ్డి, అత్మకమిటీ చైర్మన్ భాస్కర శర్మ, దుబ్బాక మండలాధ్యక్షుడు బానాల శ్రీనివాస్, అక్బర్‌పేటభూంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, ఎంపిటిసి రావమరం మాధవి, చిన్ననిజాంపేట సర్పంచ్ శేర్ల రచణ, ఎంపిడిఓ భాస్కర శర్మ, దొమ్మట భూపాల్, నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు అంతా మేధోసంపత్తి హక్కుదారులదే

**-సిఎం కార్యాలయ ఓఎస్‌డి ప్రియాంకవర్గీస్**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రియాంక వర్గీస్

**ములుగు, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** మేధోసంపత్తి హక్కులపై ములుగు అటవీ కళాశాల, పరిశోధన కేంద్రం తొలి అడుగు వేసినట్లు కళాశాల డీన్, సిఎం కార్యాలయ, హరితహారం ఓఎస్‌డి ప్రియాంకవర్గీస్ పేర్కొన్నారు. బుధవారం ములుగు అటవీ పరిశోధన కేంద్రంలోని కళాశాల సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారంతో మేధోసంపత్తి హక్కులపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు అంతా మేధోసంపత్తి హక్కుదారులదేనని, దీనిని దృష్టిలో పెట్టుకొని నాణ్యతతో కూడిన విద్యను పొంది చక్కటి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వ సిఓఎస్‌టి, ఐపిఆర్‌లో రక్షణ యొక్క ప్రాముఖ్యత, విలువైన అంతర్ దృష్టిలను అందించడానికి ఈ సదస్సు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ముఖ్యంగా విద్యార్థులు, విద్యావేత్తలు, పరిశోధకులు మరియు అటవీ, పర్యావరణ శాస్త్ర నిపుణులు హాజరై అవగాహన పొందినట్లు స్పష్టం చేశారు. ముఖ్య ప్రధాన వక్తలుగా విచ్చేసిన సుభాయిజిత్ సాహా, డాక్టర్ రాధిక వంగాల, సెమినార్ సమన్వయకర్త ప్రొఫెసర్ మమతలు మాట్లాడుతూ అటవీ, పర్యావరణ శాస్త్ర అంశాలను దృష్టిలో పెట్టుకొని మేధోసంపత్తి రక్షణ యొక్క ప్రాముఖ్యత గుర్తించాలని సూచించారు. పరిశోధన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి వినూత్న సంస్కృతిని అభివృద్ధి చేయడం మేధో సంపత్తి హక్కులను కాపాడుకోవడం కీలకమని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పరితపించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అయన చురుకుగా పాల్గొన్నారని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో బుధవారం అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. మలిదశ ఉద్యమంలో కెసిఅర్‌కు బాసటగా నిలిచి తన జలదృశ్యాన్ని టిఅర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా పని చేసి జీవితాంతం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పరితపించారని తెలిపారు. రాష్ట్ర సిద్దించిన అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారి జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు సంతోష్‌కుమార్, పద్మశాలి సంఘం నాయకులు మల్లికార్జున్, శ్రీనివాస్, రవితేజ, శ్రీహరి, భాస్కర్, శ్రీనివాస్, రాజ్‌కోటీ, గణేష్, యాదగిరి, వెంకట్, స్వస్తిక్, రాము తదితరులు పాల్గొన్నారు.

### సీపీ కార్యాలయంలో ..

సీపీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీ శ్వేత, పోలీసు అధికారులు, సిబ్బంది కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు. అణగారిని వర్గాల హక్కుల సాధనకు, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది అందె శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, యాదమ్మ, రఘుపతిరెడ్డి, ఫయాజుద్దీన్, అబ్దుల్ అజాద్ పాల్గొన్నారు.



సీపీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

## సమస్యలు పరిష్కరించకుంటే మరో దశ పోరాటానికి సిద్ధమవుతాం

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే మరో దశ పోరాటానికి సిద్ధమవుతామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అయన అందోళన కారులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే మరో దశ పోరాటం నిర్వహిస్తామని అవసరమైతే మరో మారు సమ్మెకు వెళ్తామన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యల సాధన కోసం 34 రోజులు సమ్మె నిర్వహిస్తే ప్రభుత్వం సమ్మె విరమించండి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి నేటికి పరిష్కరించడం లేదన్నారు. 60వ జీవో ప్రకారం వేతనాలు కేటగిరి వారిగా రూ.15600.రూ.19600 చెల్లించాలన్నారు. మల్టి పర్పస్ విధానాలను రద్దు చేసి స్పెషల్ స్టేటస్ కల్పించి అర్హత కలిగిన కారోబార్లకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతో పాటు అదివారం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక, సీఐటీయు నాయకులు అలేటీ యాదగిరి, తునికి మహేష్, అమ్ముల బాలనర్సయ్య, కొమురయ్య, రాజమౌళి, యాదగిరి, మల్లయ్య, రాయనరసు, నరసవ్వ,కనకవ్వ, యాదవ్వ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## దుబ్బాకలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి


లక్ష్మన్ బాపూజీ చిత్ర పాటానికి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం

**దుబ్బాక( అక్బుర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ప్రముఖ స్వతంత్ర్య సమరమోదుడు, తొలితరం ఉద్యమ నాయకుకుడు, న్యాయవాధి, తెలంగాణ సామాజిక చైతన్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బుధవారం దుబ్బాక మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయంలో పద్మశాలి భవనంలో సమాజ అధ్యక్షుడు గాజుల తిరుపతి అలాగే అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు, సమాజ అధ్యక్షుడు తాళ్ళ రాజు ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలవేసి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ళ రాజు మాట్లాడుతూ నాటి సమాజం కోసం బాపూజీ అనేక సేవాలు అందించారని, ప్రజలే తమ ప్రాణాంగా చూసుకునేవాడన్నారు. స్వతంత్ర్య సమరంలో విరోచితంగా పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపి దిగజారుడు రాజకీయం మానుకోవాలి

### దుబ్బాక పట్టణాధ్యక్షుడు కిస్టంగారి సుభాష్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి పట్టణాధ్యక్షుడు సుభాష్‌రెడ్డి

**దుబ్బాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** రెండు సార్లు ఎంపిగా గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ ప్రాంత మహిళల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేశారని, ఇన్ని రోజులు మహిళలను పట్టించుకోని ఎంపి ఇప్పుడు మహిళలను బిఆర్ఎస్ పార్టీ సమావేశాలకు రావాలని ఫోన్ చేసి బెదిరిస్తూ దిగజారుడు రాజకీయం చేస్తున్నారని దుబ్బాక మున్సిపల్ బిజెపి పట్టణాధ్యక్షుడు కిస్టంగారి సుభాస్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు అంబటి శివప్రసాద్ గౌడ్‌లు ఆరోపించారు. బుధవారం దుబ్బాక పట్టణంలో బిజెపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని బిఆర్ఎస్ నాయకులు గత ఎన్నికల్లో చెప్పి మోసం చేశారని, ఇప్పుడే మొహం పెట్టుకొని మహిళలను మీటింగ్లకు పిలిచి ఓట్ల రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దుబ్బాక అభివృద్ధికి ఎంపి కృషి ఏ మాత్రం లేదని, ఎమ్మెల్యే రఘునంధన్ రావు కృషి వలనే దుబ్బాక అభివృద్ధి చేందుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో కొత్త ప్రభాకర్ రెడ్డికి డిపాజిట్ కూడ దక్కదని హెదేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్, పుట్ట వంశీ కృష్ణ, గాజుల భాస్కర్, నరేంధర్, శ్రీకాంత్ యాదవ్, సుంకోజి ప్రవీణ్, మరాటి బాబు, రమణారెడ్డి, కనకరాజు, పల్లె మనోజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** వివిధ పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు అన్నారు. పోషకాహార వారోత్సవాలలో భాగంగా మండలకేంద్రం మర్కుక్ రైతువేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రకాల పిండి వంటలు, ఆకు కూరలు, పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేయగా హాజరైన అతిథులు వాటిని తిలకించి రుచి చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాకే ప్రభుత్వ ఆసుపత్రులకు భరోసా వచ్చిందని, మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్యలక్ష్మి పథకాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి కౌసల్యాదేవి, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సిడిపిఓ వెంకటరాజమ్మ, మండల సూపర్వైజర్ సుబేరా రాణి, పలు గ్రామాల సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్

## అంగన్‌వాడీ సమ్మెపై సర్కార్ నిర్బంధ ప్రయోగం చట్ట వ్యతిరేకం


రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ సిబ్బంది



మండల ఆరోగ్య కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాలు

**దుబ్బాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామంలో సిద్దిపేట మెదక్ ప్రధాన రహదారిపై అంగన్‌వాడీ సిబ్బంది బుధవారం రాస్తారోకో నిర్వహిం చారు. అనంతరం అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్. పద్మా మా ట్లాడుతూ గత 17 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగ న్‌వాడీ ఉద్యోగులు తమ న్యాయ్యపరమైన డిమాండ్స్‌ను పరిష్కారించాలని సమ్మె చేస్తున్నమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులతో చర్చలు జరిపి డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఉంటే మరో వైపు రాష్ట్ర ప్రభు త్వం, అధికారులు నియంతగా వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గం అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సర్కార్ అంగన్‌వాడీ సమ్మెపై నిర్బంధం ప్రయోగించడం పూర్తిగా చట్ట వ్యతిరేకమన్నారు. గతంలో అంగన్‌వాడీలతో పెట్టుకు న్నా ప్రభుత్వాలు తిరిగి మనుగడ సాధించలేదని ఈ విషయాన్నీ తెలంగాణ ప్రభుత్వం గుర్తుతెచ్చుకోవాలని హెచ్చరించారు. న్యాయ్యంగా పోరాడుతున్న మా సమస్కలు వేంటనే పరిష్కారించకుంటే కేసీఆర్ ప్రభుత్వానికి కూడ రాబోవు రోజుల్లో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడ పడుతుందని హెచ్చరించారు. న్యాయ్యపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుంది లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేసి మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, సాజీద్, ఎల్లయ్య, స్వామి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ, విజయ, నాగరాణి, వసంత, మాదవి, శ్యామల, వీణ, స్వప్న, సురేఖ, పద్మలత, మంజుల, స్వరూపా, బాబాయి, లక్ష్మి, రమ, పుష్ప పాల్గొన్నారు.

### ఆశాల సమస్యలను పరిష్కరించాల్సిందే

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్ల సంఘం మండలాధ్యక్షురాలు దేవమ్మ అన్నారు. బుధవారం నాడు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలతో పాటుగా ఆసుపత్రిలో కాన్పులు చేయించడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామన్నారు. తమ పనికి సమాన వేతనం అందించాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## పోలీసు స్టేషన్‌ను సందర్శించిన సిద్దిపేట ఏసీపీ

**బెజ్జంకి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం బెజ్జంకి పోలీసు స్టేషన్‌ను సిద్దిపేట ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగా ఎస్ఐ జి.నరేందర్‌రెడ్డి పూల మొక్కను అందజేసి సా ్వగతించారు. ఈ సందర్భంగా ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌ల్లో ప్రశాంతత వాతావరణం కల్పించాలన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను మెంటేయిన్ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రతి గ్రామంపై పూర్తి సమాచారాన్ని సేకరించి గ్రామంపై అవగాహక కలిగి ఉండాలన్నారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ చేరాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్


బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో సంబరాలు జరుపుకుంటున్న మహిళలు

**కోహేడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కోహేడ మండలంలో ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ విస్తృతంగా పర్యటించారు.మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో సర్పంచ్‌గాజుల రమేష్‌తో కలిసి రూ.2 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి అలాగే రూ.4.5 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు అయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. మిగిలిపోయిన రోడ్లకు నిధులు మంజూరు చేసి బీటీ రోడ్లుగా మారుస్తామన్నారు. ప్రజల కోసం కోట్లాది రూపాయాలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందులకు ఎమ్మెల్యేకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కీర్తిసురేష్,జ్యోతి శ్రీకాంత్, అవుల మహేందర్, లక్ష్మయ్య, ధర్మయ్య, రవీందర్, మంజులరాజు, లక్ష్మీశంకర్, రామచంద్రం, కుమారస్వామి, సీఎలు మౌనిక, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, పిఎసిఎస్ చైర్మన్‌పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు


సర్పంచ్, పిఎసిఎస్ చైర్మన్‌పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**కోహేడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కోహేడ సర్పంచ్, పిఎసిఎస్ చైర్మన్‌లపై హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌కు అదే గ్రామానికి చెందినప వేణు బుధవారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కోహేడ సర్పంచ్ తన అనుచరులకు ఒకలాగా ఇతరులకు ఒకలాగా వ్యవహారిస్తుందని తెలిపారు. గ్రామ సమస్యలు ఇరత ఏ సమస్యలు ఉన్న సర్పంచ్ ఇంట్లోనే జరుగుతాయని అవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఏనాడు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదు చేశారు.గ్రామ పంచాయతీలో అమె భర్తనే పెత్తనం నడిపిస్తున్నారని తెలిపారు.

## ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం


నిమజ్జనంకు తరలిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** మండల కేం ద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడు నవరాత్రోత్సవలు పూర్తి చేసుకోవడంతో బుధవారం నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గణపతి దేవున్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించి శ్రీ మల్లికార్జున దేవాలయం ధర్మగుండంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఈవో బాలాజీ, ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, అలయ అర్చకులు, సిబ్బంది, ఒగ్గు పూజారులు, భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణానికి హాని ప్లాస్టిక్ : ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్,సెప్టెంబరు27,ప్రభాతవార్త** పర్యావరణానికి హాని ప్లాస్టిక్ అని అలాంటి ప్లాషిక్ వినియోగాన్ని పట్టణ ప్రజలు పూర్తిగా తగ్గించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.బుధవారం రోజున ప్రపంచ పర్యటక దినోత్సవం సందర్భంగా పర్యటకులు ఎక్కువగా వచ్చే శ్రీరేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై స్వచ్ఛత వారియర్స్,ఆలయ అధికారులు,ప్రజాప్రతినిధులు, ప్రజలు, దేవాలయనానికి వచ్చిన భక్తులతో దేవాలయం ముందున్న ప్రాంగణాన్ని శుభ్రం చేయడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాజశేఖర్,కౌన్సిలర్లు పున్న లావణ్య సది,భాగ్యరెడ్డి, మ్యాదర బోయిన శ్రీనివాస్,కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి,ఎల్లమ్మ టెంపుల్ చైర్మెన్ పూదరి లక్ష్మీనారాయణ,డైరెక్టర్ చంద్రమౌలి,శ్రీనివాస్,నర్సయ్య,దేవాలయ అధికారులు ,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారికి బంగారు ఆభరణాలు అందించిన దంపతులు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామికి హైదారాబాద్‌లోని బంజారాహిల్స్‌కు చెందిన గుణపటి విష్ణురెడ్డి మౌలిక దంపతులు 56 గ్రాముల బంగారం అమ్మవార్లకు బంగారు పుస్తెలు, వెండి మట్టెలు స్వామి అమ్మ వారికి అమ్మ వాళ్లకు నూతన వస్త్రములను అమ్మవాళ్లకు, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అలయ ప్రధాన అర్చకులు మల్లికా ర్జున్ సమక్షంలో స్వామి వారి సన్నిధిలో అలయ ఏఈవో వైరాగ్యం అంజయ్యకు అందజేశారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీని కలిసిన రసులాబాద్ సర్పంచ్, గ్రామస్తులు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రసులాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్. వార్డు సభ్యులు, బిఅర్ఎస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని పాఠశాల భవనం మంజేరు చేయాలని కోరారు. వెంటనే ఎమ్మెల్సీ స్పందించి రూ.10 లక్షల మంజూరు చేస్తానని తెలిపినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజేందర్, కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగుట్టను ధ్వంసం కానివ్వం

### గీతకార్మికసంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్


గీతకార్మికసంఘం జిల్లా అధ్యక్షులుగా పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్

**హుస్నాబాద్,సెప్టెబంరు27,ప్రభాతవార్త** సర్దార్ సర్వాయిపాపన్న గాతకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ఈనెల 30న హుజురాబాద్ కోర్టుచౌరస్తానుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సైదాపూర్ గ్రానైట్‌క్వారీ కాంట్రాకర్లను ఇక్కడి కొమ్ముగుట్టకు అడుగుపెట్టనవ్వబోమని గీతకార్మికసంఘం నాయకలు హెచ్చరించారు.ఈ మేరకు హుస్నాబాద్ పట్టణంలో సమావేశమైన గీతకార్మికులు ఈ క్వారీని అడునడకునేందుకు పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. హుస్నాబాద్, అక్కన్నపేట,కోహెడ మండలాల ప్రాంతాలనుండి అనేకమైన గీతకార్మికులతో పాటు ఇతర ప్రజాసంఘాల నాయకులు కూడా హాజరై ఈ గ్రానైట్‌క్వారీలను అడునడకునేందుకు పోరాటం తీవ్రతరం చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన పచ్చిమట్ల శ్రీనవాస్‌గౌడ్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమిసునతన్నట్లు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మ్యాదగోని బుచ్చయ్యగౌడ్ ప్రకటించారు.ఈ మేరకు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గీతకార్మికుల హక్కుల కోసం పొరాటం చేస్తూ వారికి అండగా నిలుచుంటానని శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు.

## పల్లెల్లో ప్రజలు సామాజికంగా మార్పుచెందాలి

### ఆబ్కారీశాఖ ఎస్ఐ దామొదర్

**అక్కన్నపేట, సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** పల్లె ప్రాంతాల్లో ప్రజలు కష్టజీవులని వారు సామాజికంగా మార్పుచెందినపుడే కుటుంబాలు సౌఖ్యంగా ఉంటాయని హుస్నాబాద్ ఎక్సయిజ్‌శాఖ ఎస్ఐ దామొదర్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల దాడులు నిర్వహించి గుడుంబా,బెల్ట్‌దుకాణాలు నిర్వహిస్తూ పల్లెలను చిందరవందర చేస్తున ్న మద్యం ప్రియుల తీరుకు కారకులవు తున్న నిర్వాహకులను అవగాహన క్లాస్‌లు పీకారు.ఈ సందర్భంగా దామొదర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలోని చౌటపల్లి, మల్లంపల్లి,కేశవాపూర్,పంతులుతండాతో పాటు ఆయా గ్రామాల్లో విస్రృత తనిఖీలు నిర వ్వహించి నిర్వాహకులకు ఉపదేశం చేశారు పద్ధతి మార్చుకోని సక్రమ జీవితాన్ని సాగించాలని లేనిపక్షంలో ఇలాంటి అక్రమ మద్యం, గుడుంబా లాంటి సరఫరా,విక్రయాలకు పాల్పడితే కఠన చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది రజిత,జరుపుల గణేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపిటిసి

**అక్కన్నపేట,సెప్టెంబరు27,ప్రభాతవార్త** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం అని ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ అన్నారు.బుధవారం రోజున మండలంలోని రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినోద్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవ: కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు,స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌ల సహకారంతో మారుమూల గ్రామాలలో సైతం ప్రజలకు వైద్యం అందించాలనే సంకల్పంతో రామవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోగలిగామని గుర్తు చేశారు.ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత వైద్య సేవలు మెరుగుపడ్డాయన్నారు. వార్డు సభ్యులు భాస్కర్‌నాయక్, నారదాసు జ్యోతి,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టుపై ప్రజాప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలి

### -హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్

**హుస్నాబాద్,సెప్టెంబరు27,ప్రభాతవార్త** ఓటర్ లిస్టుపై ప్రజా ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్ అన్నారు. బుధవారం రోజున కిషన్‌నగర్‌లోని సమీకృత భవన కార్యాలయంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఓటర్ లిస్టుపై రాజకీయ నాయకలు అవగాహన కలిగి ఉండడంతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేందుకు కృషి చేయాలన్నారు.హుస్నాబాద్ తహాశీల్దార్ రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షునిగా విశ్వతేజ

**హుస్నాబాద్,సెప్టెంబరు27,ప్రభాతవార్త** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా హుస్నాబాద్ మండల అధ్యక్షునిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన కూన విశ్వతేజను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ బుధవారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. విశ్వతేజ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారని వారి శ్రమను గుర్తించి ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు.


సుద్దాల అశోక్‌తేజను సత్కరిస్తున్న యూనివర్సిటీ అధికారులు

## ఘనంగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**ములుగు, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** ములుగు మండలకేంద్రంలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, రవికుమార్, మైండ్‌స్పేస్‌లు హాజరుకాగా విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ బి.నీరజ ప్రభాకర్ వారితో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం చేసిన త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు భగవాన్, కిరణ్‌కుమార్, విజయ, రాజశేఖర్, నటరాజన్, నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### చిన్నశంకరంపేటలో ...


కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో అఖిల భారత యునైటెడ్ పద్మశాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

### కోహేడలో..


కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కోహేడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కోహేడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ మాట్లాడుతూ అచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి, మలి దశ ఉద్యమాలలో ఉద్యమించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా తన సర్వస్వం ధారబోసారని తెలిపారు. రెండు సార్లు మంత్రిగా, డిప్యూటి స్పీకర్‌గా సేవలు అందించారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమకారులకు అదర్శంగా నిలిచారని వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మధుసూదన్, పేర్యాల రాజేశ్వరరావు, పొన్నాల లక్ష్మయ్య, వీరలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దామరకుంటలో గణనాథునికి ప్రజాప్రతినిధుల పూజలు

**మర్కుక్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో వీర గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథున్ని బుధవారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ దైవారాధన చేస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం అతిథులను యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, ఉపసర్పంచ్ పత్తి ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, ఏఎంసి డైరెక్టర్ బాబుయాదవ్, వార్డు సభ్యులు నర్సింలు, వెంకటేష్, నాయకులు మనం సంతోష్, సాయికుమార్‌గౌడ్, ఎండి.లతీఫ్, సంజయ్‌కుమార్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


దామరకుంటలో గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు


లడ్డుతో టీకేఆర్ హోటల్ యజమాని గోపాల్‌రెడ్డి

## రూ.10.51 లక్షలు పలికిన వినాయకుని లడ్డు

**అమీన్‌పూర్, సెప్టెంబర్27 ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున కమాన్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేషుని నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలంపాటలో రూ.10.51 లక్షలకు లడ్డును టీకేఆర్ హోటల్ యజమాని గోపాల్‌రెడ్డి కైవసం చేసుకున్నారు. కళాకారుల ఆటపాటలు, ఆర్కెస్ట్రా, యువకుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ లావణ్య శశిధర్‌రెడ్డి, మున్నా, శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధును సద్వినియోగం చేసుకోవాలి -వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి


దళితబంధుపై గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్27 ప్రభాతవార్త:**
దళితబంధును దళితులు సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి అన్నారు. బుధవారం సంగాయిపేట గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో దళితబంధు లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో గణేష్‌రెడ్డి హాజరయ్యారు. దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామానికి 11 యూనిట్లు మంజూరయ్యా యని తెలిపారు. అనంతరం వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితబంధు పథకాన్ని ప్రవేపెట్టిం దని, దళితులు దళితబంధును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, సంగమేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యోమాన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే కొంగోడ్, ఎనగండ్ల, వరిగుంతం, చిన్నఘనపూర్, పోతిరెడ్డిపల్లి, నాయిని జలాల్‌పూర్ తదితర గ్రామాల్లో స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల ఆవరణలో సైతం దళితబంధు లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్పంచులు దమ్మన్నగారి వీరారెడ్డి, కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్, ఉమా శ్రీకాంత్, ఇందిరా ప్రియదర్శిని సందీప్, సువర్ణ రమేష్, కర్రె లచ్చయ్య, దళితులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ రఘువీరారెడ్డికి కేటాయించాలని గణనాథుడికి పూజలు

**కొల్చారం, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** విఘ్నేశ్వరుని కృప కటాక్షాలతో బీజేపీ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ రఘువీరారెడ్డికి కేటాయించాలని బీజేపీ పార్టీ రాంపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాకమ్మ యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గత తొమ్మిది రోజుల నుంచి పూజలు అందుకుంటున్న గణనాథులు నిమజ్జనానికి తరలుతున్నాయి. చివరి ఘట్టంలో భాగంగా మండపాల వద్ద పెద్దఎత్తున లడ్డూల వేలంపాట నిర్వహించారు. రాంపూర్ పెద్దమ్మ ఆలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయకుని విగ్రహం వద్ద వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన బీజేపీ నేత దాకమ్మ యాదగిరి 83 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ బీజేపీ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ రఘువీరారెడ్డికి కేటాయించాలని గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి లడ్డును కైవసం చేసుకొని గ్రామస్థులకు పంచిపెట్టినట్లు తెలిపారు.

## అమీన్‌పూర్‌లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్


స్థలాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

**అమీన్‌పూర్, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం అమీన్‌పూర్ మున్సి పాలిటీలో పర్యటించారు. ఈ సందర్భంగా మొదటిసారి మున్సిపాలిటీకి వచ్చిన అడిషనల్ కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డిలు స్వాగతం పలికారు. స్కూల్ బిల్డింగ్, మున్సిపల్ ఆఫీస్, మినీ స్టేడియం, పోలీస్ స్టేషన్ నిర్మాణానికి భూసేకరణలో భాగంగా స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలూ డిప్యూటీ తహశీల్దార్ బాలరాజ్, ఆర్వో వెంకట్రామయ్య, టీపీవో పవన్, ఏఈ ప్రవీణ్, డీఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సాయి భగవాన్ కాలనీలో మహా అన్నదానం


వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, సెప్టెంబర్27 ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సాయిభగవాన్ కాలనీ రోడ్ నెంబర్ వన్‌లో ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగా ఈ సంవత్సరం కూడా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. బుధవారం అమీన్‌పూర్ మాజీ ఎంపీటీసీ సునీత, అనిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాయిభగవాన్ ఆలనీ రోడ్ నెంబర్ వన్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు శ్రీకాంత్‌రెడ్డి, రాజశేఖర్, సునీల్, ప్రసాద్, కృష్ణాగౌడ్, శ్రీనివాస్, సురేష్, విఠల్, సతీష్, శేఖర్‌రెడ్డి, సంజీవ్, మోహన్, లక్ష్మణ్, గోవర్ధన్, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, మురళి, రఘునాథ్, సోము పాల్గొన్నారు.


బిజెపిలో చేరిన రాయపోల్ మండలానికి చెందిన నాయకుల దృశ్యం

## బిజెపిలో పలువురు చేరిక

**రాయపోల్,సెప్టెంబర్27 ప్రభాతవార్త** రాయపోల్ మండల వైస్ ఎంపీపీ రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ మన్నె రంగమ్మ ఆంజనేయులు, ఉప సర్పంచ్‌మల్లేశం, టెంకంపేట ఉప సర్పంచ్ మౌనికబీరయ్య,రాయపోల్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తూర్పు లక్ష్మణ్,కొత్తపల్లి వార్డు మెంబర్లు నవనీతానంద్,పోచమ్మ కొత్తపల్లి మహిళ అధ్యక్షురాలు సాయమ్మ, కొత్తపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నామసాని స్వామి,చిన్నమసాన్‌పల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి సహా పలువురు బుధవారం బిజెపిలో పార్టీలో చేరారు.కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు సమక్షంలో నాంపల్లిలోని బిజెపి కార్యాలయంలో వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు వెంకట్‌గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి,సీనియర్ నాయకులు రాజాగౌడ్, క్రిష్ణాగౌడ్, నరేష్‌గౌడ్, భూపాల్‌రెడ్డి,రామస్వామి గౌడ్,గజ్వేల్ రాంచంద్రం,నీల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న కనుకుంట్ల శంకర్

**చేర్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ అన్నారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఏఐవైఎఫ్ మహాసభల మండల అధ్యక్షులు బొజ్జ బాలక్రిష్ణగౌడ్ అధ్యక్షతన వహించగా శంకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో నిరుద్యోగుల చేతిలో బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం ఖాయమని మండిపడ్డారు. నిరుద్యోగుల హక్కులకు పాలక ప్రత్యాలు కాలరాస్తున్నాయని, యువత ఉన్నత చదువులు చదివి ఇక్కడ ఉపాధి లేక విదేశాలకు కూలీలుగా వలసలుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం లేదని దీని మూలంగా ఉపాధి లేని నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో యువత చేతిలో బీఆర్ఎస్ ఓటమి ఖాయమన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఏఐవైఎఫ్ నాయకులు గూడెపు సుదర్శన్, కోటిపల్లి రాజు, గుజ్జుక రమేష్, తుమ్మల ప్రభాస్, బుద్దిని వంశీ, గణేష్,రాజు, మల్లేష్, కనకయ్య, సిద్ధులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలు


కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

**చేర్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కండేయ, హనుమాన్ దేవాలయ ఆవరణలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు దూడెం వెంకటేశం, కార్యదర్శి మలిపెద్ది వెంకటేశం, కోశాధికారి నాగుల వెంకటేశం, యువజన సంఘం పట్టణ అధ్యక్షులు ఆడెపు మహేష్, కార్యదర్శి గోనే శివకుమార్, కోశాధికారి ఆడెపు శంకర్, కో-ఆర్డినేటర్ నాగుల యశ్వంత్, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, గోనెహరి, తౌట రవీందర్, గోనె నర్సింహులు, కుడిక్యాల నరేష్, గోనే లక్ష్మినారాయణ, ఇప్పకాయల మల్లేశం, కే.నవీన్, బి.సంతోష్, ఇప్పకాయల రామచంద్రం, కే. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో చేర్యాల

### నేరాల నియంత్రణకే సిసి కెమెరాల ఏర్పాటు: సిఐ సత్యనారాయణరెడ్డి



మాట్లాడుతున్న సిఐ సత్యనారాయణరెడ్డి

**చేర్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నేరాల నియంత్రణకే సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సిఐ సత్యనారాయణరెడ్డి బుధవారం తెలిపారు. పట్టణంలో ఇప్పటికే 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర సంఘటనలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడోనేత్రంగా దోహదపడుతుందన్నారు. ఎంతో మంది దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారిలో కొంత మంది చేర్యాలలో నేరాలకు పాల్పడ్డ సంఘటనలు ఉన్నాయన్నారు. సిసి కెమోల ద్వారా నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడం ఎంతో సులువైతుందన్నారు. గంజాయిని అరికట్టడానికి పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని. సైబర్ నేరాలు జరగకుండా ఉండడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి బీఫామ్ ఇవ్వాలని కోరుతున్న ప్రజాప్రతినిధులు

**శివ్వంపేట, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేపట్టిన సిట్టింగ్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డికి మరోసారి బీఫామ్ ఇవ్వాలని శివ్వంపేట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం మాట్లాడుతూ అన్నారు. శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, శివ్వంపేట మాజీ సర్పంచి పులిమామిడి నవీన్‌గుప్త, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాధవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డిలు పార్టీ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. రెండు దఫాలుగా నర్సాపూర్ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అన్ని మండలాలను అభివృద్ధి చేశారని వారు గుర్తు చేశారు. రెండు సార్లు సునితాలక్ష్మారెడ్డిని ఓడించిన మదన్‌రెడ్డికి తప్పకుండా బీఫామ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆమెకు క్యాబినేట్ హోదా కల్పించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఒక వేళ నర్సాపూర్ స్థానాన్ని మదన్‌రెడ్డికి కేటాయించకపోతే అందరం కలిసి రాజీనామా చేస్తామని వారు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 స్థానాల్లో నర్సాపూర్ స్థానాన్ని ఎందుకు ఆపివేశారని వారు గుర్తు చేశారు. త్వరలో శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలుస్తామని వారు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మదన్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా ఉన్న విషయం అదరికీ తెలిసిందే. మూడవ సారి ఆయనకు స్థానం కల్పిస్తే విజయం సాధిస్తారని వారు అభిప్రాయపడ్డారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

### మండల వ్యాప్తంగా ఘనంగా శోభాయాత్రలు


వినాయకుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** గంగమ్మ ఒడికి గణనాథులు చేరుకున్నాడు. బుధవారం మండల వ్యాప్తంగా వినాయక నిమర్జన శోభాయాత్రలు కన్నుల పండుగలా శోభాయమానంగా కొనసాగాయి. మండల కేంద్రమైన కొల్చారంతో పాటు అంసానిపల్లి, కొంగోడ్, జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, వెంకటాపూర్, వరిగుంతం, రంగంపేట, ఎనగండ్ల, సంగాయిపేట, పైతర, మాందాపూర్, కోనాపూర్ తదితర గ్రామాల్లో గత 9 రోజుల నుండి నిత్య పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యలు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. ట్రాక్టర్లను ప్రత్యేకంగా ముస్తాబు చేసి వినాయకులను అందులో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో పురవీధుల గుండా వినాయకుల శోభాయాత్రలు డప్పుచప్పుళ్ల, సంప్రదాయ భజనల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ శోభాయాత్రలు శోభాయమానంగా సాగాయి. గ్రామాల్లో వినాయకుల శోభాయాత్రలతో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఆయా గ్రామాల పరిధిలోని స్థానిక చెరువుల్లో తెల్లవారు జామున వినాయకులను నిమర్జనం చేశారు. మండల కేంద్రమైన కొల్చారంలోని అన్ని వినాయకులను స్థానిక కోతుల చెరువులో నిమజ్జనం చేశారు. వినాయక నిమర్జనానికి చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ శోభాయాత్రల్లో ఉత్సవ కమిటీల సభ్యులు, ప్రజలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పాల్గొన్నా రు. శోభాయాత్రల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కొల్చారం పోలీసులు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జూలకంటి సంఘమేశ్వర్, ప్రభాకర్, నాగేందర్, రాజిరెడ్డి, దశరథ్, పట్లోరి నర్సింలు, సార సుదర్శన్, గ్యాస్ కృష్ణ, అనిల్ కుమార్, శ్రీధర్, శ్రీనివాస్, దశరథ్, భాస్కర్, తమ్మలి సంతు, చక్రధర్, రాజేందర్‌గౌడ్, సాయికుమార్, చిన్నరా ములు, చెన్నయ్య, పెద్దపురం అశోక్, రమేష్, వడ్ల ప్రభాకర్, ముత్యం ప్రవీణ్, ప్రశాంత్, శివ, పాంద్ర వెంకటేశం, మనోహర్, నవీన్, నాగేందర్, ర్యాగళ్ల రితిన్, జోగిపేట సిద్ధిరాములు, మురళి, కిట్టూ, సర్పంచి ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉత్సవ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవం

### గణేశ్ లడ్డు వేలం లక్ష 11 వేల 5 వందలు

**నర్సాపూర్, సెప్టెంబర్ 27.ప్రభాతవార్త:** నర్సాపూర్ బస్టాండ్ హనుమాన్ ఆలయంలోని ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జనోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈ వినాయకుడు నవ రాత్రుళ్ళు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలందుకొని నవరాత్రులు అయిన తదనంతరం ఈ ఆలయంలోని వినాయకుడు నిమజ్జనానికి తరలివెళ్ళాడు. ఈ సందర్భంగా ఈ బస్టాండ్ హనుమాన్ ఆలయంలోని గణేశ్ లడ్డు వేలం లక్ష 11 వేల 5 వందలు పలికింది. నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రేమ్ ప్రజా పథ్ ఈలడ్డును వేలం పాట పాడి లక్ష 11 వేల5 వందలకు కైవసం చేసుకున్నాడు ఈ మేరకు ఈలడ్డు వేలం పాట పాడటం 6 సారికాగా మిగతా 5 సార్లు ప్రేమ్ ప్రజా పథ్ దక్కించుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తదితరులు వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనగా ఈ వినాయకుడు బస్టాండ్ హనుమాన్ ఆలయం నుండి వాడవాడల ఊరేగించి నర్సాపూర్ రాయరావు చెరువులో ఈ వినాయకుడిని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నియమ నిష్టలతో, భక్తి శ్రద్దలతో వినాయకున్ని ఊరేగించగా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల డివిజన్ సాధించేంత వరకు పోరాటం


దీక్షలో పాల్గొన్న పదవతరగతి పూర్వ విద్యార్థులు

**చేర్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసేంత వరకు పోరాటం చేస్తామని 2001-2002 పదవతరగతి బ్యాచ్ పెద్దమ్మగడ్డ పాఠశాల పూర్వ విద్యార్థులు తెపిపారు. బుధవారం నాటికి రిలే నిరాహార దీక్షలు 17వ రోజుకు చేరుకోగా దీక్షలకు చేర్యాల మాజీ ఎమ్మెలే డాక్టర్ లింగయ్య సంఘీభావం తెలిపి రూ.10వేలు, రిటైర్డ్ డీఈ గుస్క సత్యనారాయణ రూ.5వేలు, దీక్షలో కూర్చున పూర్వ విద్యార్థులు రూ.5వేల రూపాయలను జేఏసి నాయకులకు అందించారు. కార్యక్రమంలో పెద్దమ్మగడ్డ పాఠశాల పూర్వ విద్యార్థులుఆవుశర్ల చంద్రమౌళి, తాడెం ప్రశాంత్, బిజ్జరాము, బొంగోని భాస్కర్, రాళ్ళబండి భాస్కర్, మూషిని భాస్కర్, పాక వెంకటేష్, జెక్కనపల్లి రాము, చందా శ్రీకాంత్, మేరుగోజు కిరణ్‌కుమార్, తుమ్మలపల్లి కిరణ్‌కుమార్, కోడారి అనిల్ కుమార్, ముస్త్యాల రాజేష్, ఎండి షాబుద్దీన్, బీ కిషన్, వి.పాండు. కె. సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన సిఐ సత్యనారాయణ


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ సత్యనారాయణరెడ్డి

**చేర్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** మండలంలోని అర్జునపట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు చేర్యాల సిఐ సత్యనారాయణ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి తెలిపారు. కమ్యూనిటీ పోసిం గ్‌లో బాగంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే పరిణామాలు, ఇవిటీజింగ్ సైబర్ క్రైమ్స్, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గురించి వివరించారు. అన్‌లైన్లో మోసాలు, న్యూడ్‌కాల్స్, వరకట్నం తదితర అంశాల గురించి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రరెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, అధ్యాపకులు, షీటీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వంటా వార్పుతో నిరసన తెలిపి బోజనాలు చేస్తున్న దృశ్యం

## నర్సాపూర్‌లో అంగన్‌వాడీ ఉద్యోగుల ఆధ్వర్యంలో వంటా వార్పు

**నర్సాపూర్, సెప్టెంబర్ 27.ప్రభాతవార్త:** తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గత 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంగన్‌వాడి ఉద్యోగులు తమ నిరసనను బుదవారం వంటావార్పు చేసి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని పేర్కొంటు మధ్యహ్నం 2 గంటలకు నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడే అంగన్‌వాడి టీచర్లు, ఆయా లు బోజనాలు చేయడం జరిగింది. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేని చో సిఐటియు అధ్వర్యంలో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు లు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నపూర్ణ, అంగన్‌వాడి టీచర్లు, ఆయా లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి


ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నర్సాపూర్, సెప్టెంబర్ 27.ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుదవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ 108 వ జయంతి ని పురస్కరించుకొని రెడ్డిపల్లి గ్రామంలో ఆ గ్రామ పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు నక్క పెంటేష్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ స్వాతంత్ర్య సమర యోధుడని, క్విట్ ఇండియా ఉధ్యమంలో పాల్గొన్న మహానేత అని అన్నారు. తెలంగాణ తోలి మలి దశ ఉద్యమ నాయకుడని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడని, ఏకంగా 75 ఏళ్ళ పాటు బానిస పీడిత ప్రజలకోసం పోరాడిన వ్యక్తిఅని కొనియాడారు. మన పద్మశాలి ముద్దు బిడ్డ ఆచార్య కొండాలక్ష్మణ్ బాపుజీ రాష్ట్రానికే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలిచాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలోరెడ్డిపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు నక్క బ్రాకర్, ఉపాధ్యక్షులు నక్క పెంటేశ్, సభ్యులు ఎన్ రాములు, ఎన్.శేకయ్య, బి.శేఖయ్య, ఎన్. అర్జున్, బి.యాదయ్య, ఎన్.దశరథ, ఎన్. సహదేవ్, ఎన్.లక్ష్మినారాయణ, ఎన్ పెద్ద రాములు, ఎన్ ప్రశాంత్, ఎన్ పుండరీకం, ఎన్.రఘుపతి, ఎన్ విజయ్ కులభందువులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నర్సాపూర్, సెప్టెంబర్ 27.ప్రభాతవార్త:**
కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుదవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్దదర్శి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని శివ్వంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన వివిద పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్బంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, పిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి హాకీమ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, కౌడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన్‌సింగ్, నాయకులు అశోక్, రాము, రాజిరెడ్డి, మైసయ్య, గౌరయ్య, తిరుపతి, కృష్ణ, మల్లేష్, పూల్‌సింగ్, వెంకటేశ్, అల్తాఫ్, సోఫీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలి

**నర్సాపూర్, సెప్టెంబర్ 27.ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బోయిని కృష్ణ అధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు హైద్రాబాద్‌లోఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి కి విన్నవించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గొల్లపల్లిలో కమ్యూనిటి భవన నిర్మాణానికి ఎన్ని నిధులు అవసరముంటాయో ఎస్టిమేషన్ తయారు చేయాలని సంబదిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని కృష్ణ తో పాటు గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

## ముగిసిన గురుకుల మైనార్టీ విద్యార్థుల పోటీలు

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అల్గోల్ టిఎంఆర్ఐఈఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన 2వ జిల్లా స్థాయి పోటీలు బుధవారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరై క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమోంటోలను అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నారాయణ యాదవ్, తాజుద్దీన్, దాసరి మచ్చుందర్, శ్రీకాంత్‌రెడ్డి, రంగ అరుణ్‌కుమార్, ఇజ్రాయిల్ బాబి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ముగింపు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



కలెక్టర్ కార్యాలయంవద్ద ఒంటికాలిపై నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## 5వ రోజుకు చేరిన సీపర్స్‌ల సమ్మె

**-కలెక్టర్ కార్యాలయం వద్ద ఒంటికాలిపై నిరసన**

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలల్లో సేవలు అందిస్తున్న స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన సమ్మె బుధవారంతో 5వ రోజుకు చేరుకుంది. బుధవారం ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికులు, స్వీపర్లు ఒంటికాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ శాసన సభ సాక్షిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 3వేలరూపాయలు చెల్లిస్తామన ప్రకటించినా నేటికి సిఎం హామి నెరవేరలేదని విచారం వ్యక్తం చేశారు. స్వీపర్లను, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, కెరళ రాష్ట్రాల్లో కనీస వేతనాలు ఇస్తున్నట్లుగా కేసిఆర్ సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. దసరా నుంచి ప్రారంభం కానున్న అప్పహార పథకాన్ని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సీపర్లు, కార్మికులతోనే కొనసాగించాలని హితవు పలికారు. కార్యక్రమంలో కార్మికులు జ్యోతి, సురేఖ, సునీత, వహీమ్ సుల్తాన్, సాయమ్మ, రాములు, ఉమా, లత, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో స్వచ్ఛతపై విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలను పురస్కరించుకుని బుధవారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు స్వచ్ఛత పాటించాలని, తడి పొడి చెత్తను వేరు చేసి అందచేస్తామని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచ్చితానందరెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రవీందర్, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ గున్నెల్లి బస్వరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని అర్డీఓ కార్యాలయంలో బుధవారం ఈఆర్ఓ,అర్డీఓ ఎస్.రమేష్‌బాబు అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఓటరు జాబితా పరిశీలకులు విజయేంద్రబోయి పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఫారం 6,7,8 వివరాలను తెలియజేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), ఎఐఎంఐఎం నాయకులు ఎం.డి.మునీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్‌లాల్, బిజెపి నాయకులు బోగి శ్రీనివాస్, సీపీఐ నాయకులు బన్సీలాల్, తహశీల్దార్, సహాయ ఎన్నికల అధికారి దిలీప్ నాయక్, మున్సిపల్ కమిషనర్ ఏ.సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి చందంపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.... చందంపేట గ్రామానికి చెందిన యాదగిరి(50), రాణిలు భార్యభర్తలు. వారు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు, చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మదనపడుతుండేవాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు.

## రోడు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



కారు–బైక్ ఢీకొన్న దృశ్యం

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలైన ఘటన అంబాజీపేట శివారులో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... అంబాజీపేట గ్రామానికి చెందిన మదు చందంపేటలోని ఓ ప్రవేటు పరిశ్రమలో విధులు నిర్వహిస్తుంటారు. బుధవారం ఉదయం విధులను ముగించుకొని తన ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరగా మెదక్ నుండి చేగుంట వైపునకు వెళ్తున్నకారు అంబాజీపేట శివారు వద్దకు రాగానే మదు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కోట్టడంతో మధుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఈ ప్రమాదానికి పొగ మంచే కారణంగా తెలుస్తుంది.

## రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

**దుబ్బాక( అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను నియమించిన సందర్భంగా అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధర్మారం బుచ్చయ్య, మండల మాజీ ప్రధాన కార్యదర్శి టి. స్వామి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారి సాయిరాం గౌడ్, టి. రాము, అజయ్‌లు బక్కి వెంకటయ్యను హైదరాబాద్‌లోని మర్యాదపూర్వకంగా కలసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. బక్కి వెంకటయ్య నియమకం పట్ల హర్శం వ్యక్త చేశారు.

## పారితోషికాలను రూ.18వేలకు ఫిక్స్ చేయాలి

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఏండ్ల తరబడి ప్రజా సేవ చేస్తున్న తమకు 18వేల రూపాయల పారితోషికాలను ఫిక్స్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు నిరవధిక సమ్మెకు సై అంటూ సమ్మెకు పూనుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్లు సమ్మెకు దిగిన సందర్భంగా ఆశా వర్కర్లు అమృత, లక్ష్మి, రేణుక, గాలెమ్మ, కల్పన తదితరులు మాట్లాడుతూ తమపై పనిభారం విపరీతంగా పెరిగిందని విచారం వ్యక్తం చేశారు. పారితోషికాలు అందించకుండా తమతో అనేక అదనపు పనులు ప్రభుత్వం చేయించుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజలకు పలు రకాల సౌకర్యాలు, సేవలు అందిస్తున్నామన్నారు.



పిహెచ్‌సి ముందు నిరసన సమ్మెలో పాల్గొన్న ఆశావర్కర్లు

అంకిత బావంతో విధులు నిర్వహిస్తున్న తమకు కేవలం 9750 రూపాయల వేతనం అందిస్తూ చేతులు దులు పుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతున్నా తమకు మాత్రం వేతనాలు పెంచకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. తమకు పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని, ఆశలకు రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు తమకు వర్తింప చేయాలన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశలకు పదోన్నతి సౌకర్యం కల్పించాలన్నారు. పారితోషికం లేని అదనపు పనులు తమకు అప్పగించకూడదన్నారు. ఆశవర్కర్లు మృతి చెందితే అంతిమ సంస్కారాలకు 50వేల రూపాయలను అందించాలన్నారు. టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోయించే పనిని రద్దు చేయాలన్నారు. టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర బకాయి పద్ద బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. జాబబ్ చార్ట్‌ను విడుదల చేయాలని ఆశావ వర్కర్లు డిమాండ్ చేశారు.

## ఉత్సవాలతో ఆధ్యాత్మికత మెరుగు-కార్పోరేటర్

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఉత్సవాల నిర్వాహణతో ఆధ్యాత్మికత మెరుగు పడుతుందని రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లేక్‌వ్యూ అపార్ట్‌మెం ట్‌లో వినాయక చవితి పర్వదినాలను పురష్కరించుకుని కొలువుదీరిన ఏకదంతుడికి కార్పోరేటర్ పుష్పనగేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి లంబోదరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఉత్సవాలు కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఆనందాన్ని కల్గిస్తోందన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత దక్కుతుందని, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. ఉత్సవాలను ఆనందోత్సవాలతో ఘనంగా ప్రశాంతంగా జరుపుకోవాలని, అందుకు ఉత్సవ కమిటి నిర్వాహకులకు భక్తులు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఉత్సవాల్లో ఆర్భాటాల కన్నా ఆధ్యాత్మికతకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన**

గణేశ నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్‌లో ప్రతిష్టించిన గజాననుడి విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిశ్రీ చైతన్య లహరి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనను సభికులు అభినందనతో మెచ్చుకుని కార్పోరేటర్ చేతుల మీదుగా ఉత్సవ కమిటి నిర్వాహకులు చిన్నారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డ్యాన్స్ అకాడమి నాట్య గురువు పద్మజ, మండప నిర్వాహకులు అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ జయంతి



బిజెపి కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల దృశ్యం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ అసెంబ్లి కార్యాలయంలో బుధవారం పార్టీ నాయకులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను పార్టీ రాష్ట్ర నాయకులు దోమల విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ స్వతంత్ర్య ఉద్యమ తరుణంలో లక్ష్మన్ బాపూజీ చురుకైన పాత్రను పోషించాలని గుర్తు చేసుకున్నారు. తొలి తెలంగాణ ఉద్యమ పోరాట యోదుడని లక్ష్మన్ సేవలను నెమరేసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట నరసింహారెడ్డి, ఏబివిపి నాయకులు శ్రీకాంత్, శివంగుల నాగరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, సూర్య నాయక్, పాపయ్య, వినోద్, అర్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలి

**-కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్**

**కొండాపూర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కాపూర్ పంచాయితీ ఆమ్లెట్ గ్రామం కుతుబ్లాపూర్ గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ దళితులకు ఇచ్చే 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అధికారుల నిర్లక్ష్యం మూలంగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్‌ను ప్రతి గ్రామంలోని దళిత కుటుంబాలకు వర్తింపచేయాలని సూచించారు. 30 రోజులకే అధికారులు విద్యుత్ బిలుల్లులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత కుటుంబాలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె రాజయ్య, గ్రామ దళితులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో గణేశ నిమర్జనం-బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** 11 రోజులుగా భక్తులచే నిత్య పూజలందుకున్న పార్వతీ దేవి తనయుడు ప్రథమ పూజలందుకునే విఘ్నేశ్వరుడి నిమర్జన కార్యక్రమాలు ఈ నెల 28వ తేదీన నిర్వహించేందుకు సార్వజనిక్ గణేశ్ ఉత్సవ కమిటి తగు ఏర్పాట్లు పూర్తి చేసింది. పట్టణంలోని ఆయా వార్డులలో 121 వినాయకులను నిర్వాహకులు ప్రతిష్టించుకుని నిత్య పూజలు చేశారు. ఆయా మండపాల్లో కొలువు దీరిన లంబోదరుడిని గంగమ్మ తల్లి ఒడికి తేర్చేందుకు నిర్వహించే శోభాయాత్రను పురష్కరించుకుని జాతీయ రహదారిపై స్వాగతం తెలుపుతూ తగు ఏర్పాట్లు చేశామని సార్వ జనిక్ గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షులు అల్లాడి వీరేశం పేర్కొన్నారు. ప్రశాంతంగా నిమర్జన కార్యక్రమం కొనసాగేలా ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని, పోలీసులు బందో బస్తును నిర్వహిస్తారన్నారు.

## ఆశావర్కర్లకు మద్దతు పలికిన బిఎస్‌పి నేత

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బిఎస్‌పి అసెంబ్లి ఇంచార్జి సిద్దు రావణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఆశావర్కర్లు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిద్దు రావణ్ సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లతో కలసి ఇంచార్జి తహసీల్దార్‌కు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు రాహుల్, గడ్డం గోపాల్‌రెడ్డి, బాబురావు, ప్రేమ్, రాజు, రమేష్, మోజెస్, చిన్న అరుణ్, యాదగిరి పాల్గొన్నారు.

## క్రమ శిక్షణతో విద్యార్థులు విద్యను అందుకోవాలి

**-సైబర్‌నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ**

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్ఐ రాము నాయుడు సూచించారు. రేజింతల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో అనవసరమైన ముచ్చట్లు పెట్టుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖుద్బోద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా గురునాథ్ జిల్లాలోని సిర్గాపూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి బదిలీపై బుధవారం పదవీ బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఎస్ఐలను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## వనదుర్గమ్మ ఆదాయం రూ.31లక్షలు

**పాపన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ హుండీని బుధవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్ సమక్షంలో లెక్కించారు. ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో కామారెడ్డికి చెందిన రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు 83 రోజుల హుండీని లెక్కించగా 30లక్షల 76వేల 451 రూపాయలు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ పి మోహన్‌రెడ్డి, ఆపలక మండలి చైర్మన్ సాతల్లి బాలాగౌడ్, డైరెక్టర్లు మనోహర్, వెంకటేశం, పెంటయ్య, సాయిలు, చక్రపాణి, కిషన్ లెక్కించారు.



స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## జాతీయ నాయకుల చిత్రపటాలతో విద్యార్థుల ర్యాలీ

**అల్లాదుర్గం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి జాతీయ నాయకులు (స్వాతంత్ర్య సమరయోధులు) చిత్ర పటాలను చేతబూని గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు అమృత కళశాన్ని తయారు చేసి నాయకుల ఫోటోలను చేతపట్టుకుని ర్యాలీ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ధనుంజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేరి మాటీ మేర దేశ్ పంచ ప్రాణ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించామన్నారు. దేశ ఐక్యమత్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ధనుంజయ్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, అర్జున్ స్వామి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంగ్టిలో మేరీ మాతీ, మేరా దేశ్

**సంగారెడ్డి సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మేరీ మాతీ, మేరా దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సదర్భంగా విద్యార్థులు చేత ప్లకార్డులు ధరించి గ్రామంలోని పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటి చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

**మనూర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లోని రైతు వేదికలో బుధవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గృహలక్ష్మి పథకం మంజూరు కొరకు ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ డబ్బులను కాంగ్రెస్ నాయకులు పంచుకున్నారని దుయ్యబట్టారు. గృహలక్ష్మి పథకంలో అర్హులైన అందరికి ఇండ్ల నిర్మాణానికి సహాయం అందచేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు, ఎంపిడిఓ షాజులోద్దీన్, నాయకులు, ప్రజాప్రతినిధులు నాగేందర్, విఠల్‌రావు, జనార్ధన్‌రెడ్డి, మాలిపాటిల్ నాగప్ప, శివాజీరావు, రాజేంద్రరావుఉ, అంబికా నర్సింలు, శివశంకర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న బిఆర్ఎస్ ప్రముఖులు

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో కొలువు దీరిన వినాయకుడి విగ్రహాలను బిఆర్ఎస్ ప్రముఖులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కాలనీల్లో కొలువుదీరిన వినాయకులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కార్పోరేటర్ పుష్పనగేశ, నాయకులు ఆదర్శ్‌రెడ్డి మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐజి కాలనీలో బస్తీబాట

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో బుధవారం బస్తీబాట నిర్వహించారు. బస్తీ బాటలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపడి గాంధీ, కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డిలు అధికారులతో కలిసి పాల్గొని ప్రజలను సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఇటీవల కాలనీలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సదర్బంగా నీటి పైపు కనెక్షన్, రోడ్లుపై అధికారులతో కలసి సమీక్ష నిర్వహించారు. కాలనీ ప్రజలు తెలిసిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, కార్పోరేటర్లు ఆదేశించారు. కాలనీలో 60లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, థీమ్ పార్కును సందర్శించారు. పార్కు, సంకల్ప గ్రౌండ్‌లో త్వరలోనే షెడ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మహన్‌గౌడ్, నాగమణి, భాస్కర్ ముదిరాజ్,జ్యోతి, సంపత్‌గౌడ్, కుమార్, చిన్న, మని, ఆద్నాన్ అనిత, బేబి, మంజుల, లక్ష్మి, స్వర్ణలత, రాణి, శ్రీలత, శ్రీదేవి, సుధ, రాధాకృష్ణ, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంలను సన్మానించిన పిఆర్‌టియు

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త** పిఆర్‌టియు ఆధ్వర్యంలో బుధవారం జిహెచ్ఎంలను ఘనంగా సన్మానించారు. హుగ్గెల్లి, అల్గోల్, రంజోల్, కసాబ్‌గల్లి, జహీరాబాద్, గడి జహీరాబాద్, సత్వార్, బూచినెల్లి గ్రామాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుగుణ, ఉమారాణి, నానుసింగ్ రాథోడ్, సిరాజోద్దిన్, సతీష్‌కుమార్, బస్వరాజ్, మాణయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జహీరాబాద్ అధ్యక్షులు తులసిరామ్‌రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ వరాలు, నర్సయ్య, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు రఫిక్ హుస్సేన్, పి మోహన్, రమేష్ పవార్, సంగమేశ్వర్, గోవర్దన్, అశోక్, జైపాల్‌రెడ్డి, కెవిఎస్ఎస్ ప్రసాద్, తుకారాం చౌహాన్, జైపాల్, శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ పట్టణంలో 16లక్షల రూపాయలతో సిసి డ్రైన్, 8లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో కోహీర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, సర్పంచ్ జావేద్, మాజీ సర్పంచ్ ఎంఎ కలీం, నాయకులు సుభాష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వహీద్, మాజీ పట్టణ అధ్యక్షులు ఇఫ్తేకార్, ఎంపిటిసిలు హన్నన్, జావేద్, సంపత్‌కుమార్, నవూద్, నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను బుధవారం దుద్దెడ మార్కండేయ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన నిర్వహించిన పాత్ర చాలా గొప్పదన్నారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన త్యాగలు ఆదర్శంగా తీసుకోవాలని పాలక మండలి సభ్యులు సూచించారు. తెలంగాణ జాతిపితగా గురి ఒచదగిన వ్యక్తి బాపూజీ అన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బొజ్జ మహదేవ్, వడ్లకొండ శ్రీనివాస్, శ్రీహరి, బొజ్జ చక్రధర్, చిలిగాని శ్రీనివాస్, చేనేత సహకర సంఘం మాజీ అధ్యక్షుడు వడ్లకొండ మల్లేశం, శ్రీనివాస్, కొంక ప్రభాకర్, రామచంద్రం, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



నిరహార దీక్ష చేస్తున్న బంజారా మహిళలు

## అల్లాదుర్గంను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

**అల్లాదుర్గం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అల్లాదుర్గం సబ్ డివిజన్‌ను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బంజారా బేరి మహిళలు నిరాహార దీక్షకు కూర్చున్నారు. బుధవారంతో నిరాహార దీక్షలు 33వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసి నాయకులు కంచరి బ్రహ్మం కాలములు మాజీ వార్డు సభ్యులు హంసి బాయ్‌లు మాట్లాడుతూ అభివృద్ధిలో అల్లాదుర్గం ఆమడదూరంలో ఉందని విచారం వ్యక్తం చేశారు. అల్లాదుర్గంను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే అటు ఇటుగా ఉన్న ఆయా మండలాల ప్రజలకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని గుర్తు చేశారు. 33 రోజులుగా నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. సబ్ డివిజన్‌గా అల్లాదుర్గం ఉన్నా ఎస్‌టిఓ కార్యాలయం రాలేదని, గురుకుల పాఠశాల మంజూరై 5 ఏండ్లు గడుస్తున్నా నేటికి కొనసాగడం లేదని, డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు విద్యను దూరం అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. సబ్ కోర్టు ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. 20 కిలో మీటర్ల లోపల గల పటాన్‌చెరు, రామాయంపేటలను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారని, అందుకు అన్ని అర్హతలు గల అల్లాదుర్గంను రెవిన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన మహిళలు రామణిబాయ్, బంకి బాయ్, బూరి బాయ్, మంగ్లి బాయ్, తులసి బాయ్, గంగ్లి బాయ్, లక్ష్మిబాయి, మారోని బాయి, దేవి బాయి, బాలిబాయి, ఆర్ హంసి, లక్ష్మి, గోమ్యానాయక్, శంగాయ్య, నాగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దగ్ధమైన షాపు పరిశీలించిన ఇఫ్కో డైరెక్టర్



దగ్ధమైన ఆటో మొబైల్ షాప్‌ను పరిశీలిస్తున్న ఇఫ్కోడైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

**రామాయంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైన శ్రీ చాముండేశ్వరి ఆటో మొబైల్ షాపును ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి బుధవారం సందర్శించారు. రెండు రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్‌తో ఆటో మొబైల్ షాప్‌లోని స్పేర్ పార్ట్స్ పూర్తిగా దగ్ధం అయ్యాయి. సుమారు 15 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని యజమాని ఆంజనేయులు తెలిపారు. నష్టపోయిన బాధితులకు తాము అండగా ఉంటామని దేవేందర్‌రెడ్డి హామి ఇచ్చారు. ఆయన వెంట రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ సరాపు యాదగిరి, వైస్ చైర్మన్ పుట్టి యాదగిరి, కౌన్సిలర్ గజవాడ నాగరాజు, పీఎసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, కో ఆప్షన్ మెంబర్స్ హైమద్, కేకే గౌడ్, బాలు తదితరులున్నారు.

## దేశ అభివృద్ధి కోసం ప్రజలందరూ పాటుపడాలి

**మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్**

**మర్కుక్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** దేశ సమైక్యతతో పాటు దేశ అభివృద్ధికి ప్రజలందరూ పాటుపడాలని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ పేర్కొన్నారు. రాజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన ఆదేశాల మేరకు మేరీ మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని బుధవారం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు మానవహారం ఏర్పాటు చేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పంచప్రాణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశంలు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన స్వతంత్ర సమరయోధులను గుర్తు చేశారు. వారి త్యాగఫలాలు అనుభవిస్తున్న మనం మన దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కంకణబద్దులై దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మూఢనమ్మకాలను వదిలిపెట్టి శాస్త్ర సాంకేతిక పరంగా ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్న భారతదేశం ప్రపంచంలోనే మొదటిసారిగా చంద్రమండలం దక్షిణ ధృవంపై అడుగు పెట్టిందన్నారు. ఇటువంటి గొప్ప దేశ వారసులమైన మనమందరం దేశ గౌరవాన్ని ఇనుమడింప చేయాలని విద్యార్థులు క్రమశిక్షణతో మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థితికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.వందన, పి.పద్మారెడ్డి, ఏ.నాగేశ్వర్‌రావు, కె.విద్యాధర్‌రెడ్డి, ఎం.రమణారావు, జి.లావణ్య, ఎంవి.రమాకాంతరావు, ఎం.సిద్దయ్య, కె.సంతోష, వి.రజిని, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బంధువు బిఆర్ఎస్

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లాలు నాయక్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలో వారు మాట్లాడుతూ గత పాలకులు గిరిజనులను పట్టించుకున్న పాపాన పోలేదని, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిందన్నారు. తండాలలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ గిరిజనులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుందని, గిరజనులకు చేసిందేమి లేదన్నారు. మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో స్థల సేకరణ సమస్య వల్ల పంచాయతీ భవనాలకు ప్రోసిడింగ్ సమస్య ఏర్పడిందని, త్వరలో ఆ సమస్య కూడ తీరిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వం పై బురద జల్లే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాములు నాయక్, మోహన్ నాయక్, పరశురాం నాయక్, రాజేందర్ నాయక్, తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** మండల పరిధి జంగరాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం సర్పంచి జ్యోతి మధ్యాహ్న భోజనాన్ని పరిశిలించారు. మధ్యాహ్న భోజనం మెను ప్రకారం పెడుతున్నారో లేదో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు.ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.